ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 276 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 11 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం




**హైదరాబాద్, జనవరి 10 (ప్రభాత ఉదయం):** వైకుంఠ ఏకాదశి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి నుంచి పలు వైష్ణవాలయాలకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఆలయాలను తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఈ రోజు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో ఈ పుణ్య రోజున భక్తులు లక్షలాదిగా వైష్ణవాలయాలకు తరలివస్తారు. తిరుమలలో స్వామివారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం 4.30 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు. భద్రాచలంలో సరిగ్గా ఉదయం 5 గంటలకు భక్తులకు సీతారామచంద్ర స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. స్వామి సేవలో తరించేందుకు భక్తులు భారీ ఎత్తున

..మిగతా 2లో



## వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే
# రైతు భరోసా

### 26 నుంచి రైతు భరోసా.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా
### అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి

- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- గ్రామసభలు నిర్వహించి పక్కగా అమలు చేయాలి
- అభివృద్ధి, సంక్షేమం మాకు రెండు కళ్లు
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



**హైదరాబాద్, జనవరి 10 (ప్రభాత ఉదయం):** ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు

..మిగతా 2లో



## చంద్ర మండలానికి వెళ్లిన భూమ్మీద ఎలా
# ఉండాలో తెలియటం లేదు

### కాలుష్య కారక వాహనాలు అవుటర్ రింగ్‌రోడ్‌కు
### స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు
### వారు క్యాంటీన్లు ఏర్పాటు చేసుకుందుకు చర్యలు
### విద్యార్థులకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచాం
### సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 10 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, చంద్రమండలానికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని అన్నారు. సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కాలుష్యకారక వాహనా లను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా

..మిగతా 2లో



## మెట్రో ప్రయాణికులకు
# గుడ్‌న్యూస్
### మారనున్న మెట్రో ముఖచిత్రం

**హైదరాబాద్, జనవరి 10 (ప్రభాత ఉదయం):** గ్రేటర్ హైదరా బాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్‌ను అనుసంధానం చేస్తూ 36 వరకు రోడ్డు మార్గాలు, నాలుగు చోట్ల రైలు మార్గాలు ఉన్నాయి. రోడ్డు, రైలు మార్గాలతో పాటు మెట్రో మార్గం కలిస్తే భవిష్యత్ ప్రజా రవాణా వ్యవస్థ మెరుగ్గా ఉండే అవకాశాలున్నాయి. ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర హైదరాబాద్ వైపు రెండు మెట్రో కారిడార్లు, దక్షిణ హైదరాబాద్ వైపు మరో కారిడార్‌కు డీపీఆర్‌లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో మెట్రోరైలు సౌకర్యం ఔటర్ రింగు రోడ్డును దాటి నగర శివారు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు మొదటి దశలోని జేబీఎస్ నుంచి ఎంబీజీఎస్ మార్గంలో 11 కిలోమీటర్లు ప్రస్తుతం నగరవాసులకు అందుబాటులో ఉంది. రెండో దశలో చేపట్టబోయే జేబీఎస–శామీర్‌పేట (22 కి.మీ), ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ), చాంద్రాయణ గుట్ట నుంచి ఇన్నర్ రింగు రోడ్డు మీదుగా ఆరాంఘర్, శంషాబాద్ టౌన్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు లోపలి వరకు (35 కి.మీ), అదేవిధంగా

..మిగతా 2లో

## ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు
### అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఎలా?
### గేమ్‌ఛేంజర్ టిక్కెట్ ధరల పెంపు, షోలపై హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, జనవరి 10 (ప్రభాత ఉదయం):** గేమ్ చేంజర్ సినిమా అదనపు షోలు వేసుకునేందుకు అనుమతి ఇవ్వడంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం తీరు చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గుపడు తుందన్నారు. ఇదే అంశంపై ట్విట్టర్ వేదికగా స్పందించిన హరీష్ రావు.. 'ఒక మహిళ మృతి చెందారు. ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రెడ్డి.. రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు' అంటూ విమర్శలు గుప్పించారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా? అని హరీష్ రావు ప్రకటించారు. అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోస్‌కి

..మిగతా 2లో



## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల
### తెలంగాణకు రూ.3,637, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు



**న్యూఢిల్లీ, జనవరి 10 (ప్రభాత ఉదయం):** దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చ ఏసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం రూ.1,73,030 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.



## రాజకీయాల్లో డబ్బుల ప్రమేయం ఎల్లవేళలా
# పనిచేయదు
### నిఖిల్ కామత్ ప్రశ్నలకు మోడీ సందేశాత్మక సమాధానం

**న్యూఢిల్లీ, జనవరి 10 (ప్రభాత ఉదయం):** పాలనా వ్యవహారాల్లో నిత్యం తలమునకలై ఉండే ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో అతిథిగా విచ్చేశారు. ఈ ఇంటర్వ్యూకు సంబంధించిన పూర్తి వీడియోను తాజాగా విడుదల చేశారు. ఇందులో నిఖిల్ అడిగిన ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెబుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రాజకీయాల్లోకి రావాలంటే భారీగా డబ్బులు అవసరమా? అని అడగ్గా.. మోదీ తాను చిన్నతనంలో స్వయంగా చూసి తెలుసుకున్న ఓ విషయాన్ని చెప్పారు. డబ్బులే ఎల్లవేళలా ప్రభావితంచేయవని అన్నారు. ప్రజలు కూడా మంచి వ్యక్తి కోసం అన్వేషిస్తుంటారని

..మిగతా 2లో

# వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా



మొదటి పేజీ తరువాయి...

రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ.. రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే.. ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే.. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని.. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు. ఇప్పటికే, రాష్ట్రంలో రూ.22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం.. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి.. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.



## చంద్ర మండలానికి వెళ్లిన భూమ్మీద ఎలా ఉండాలో తెలియటం లేదు

మొదటి పేజీ తరువాయి...

మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మహిళాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. తెలంగాణలో ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, మచిలీపట్నం పోర్ట్‌ను అనుసం ధానం చేస్తు రోడ్లు రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామని చెప్పారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ప్రతి యేడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారన్నారు. ఎక్కువ మంది విద్యార్థుల్లో స్కిల్ ఉండటం లేదని, టాటా గ్రూప్‌తో కలిసి 2400 కోట్లతో రాష్ట్రంలోని ఐటీఐ లను ఐటీసీలుగా మారుస్తున్నామన్నారు. నైపుణ్యాల పెంపు కో సం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఐఎస్ బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. స్కిల్ యూని వర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సిఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తన ను కలవచ్చు.. తమ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్ , దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని వివరించారు. దేశంలోనే గొప్ప నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం అన్నారు.

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

మొదటి పేజీ తరువాయి...

శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ(ఫ్యూచర్ సిటీ) వరకు (40 కి.మీ).. ఇలా మొత్తం 115 కిలోమీటర్ల మెట్రో మార్గం ఉత్తర దిక్కున ఉన్న శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డు నుంచి దక్షిణ దిక్కున ఉన్న ఫోర్త్ సిటీతో అనుసంధానం అవుతుంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు ఉత్తరాన ఉన్న శామీర్‌పేట నుంచి సికింద్రాబాద్, ముషీరాబాద్, ఎంజీబీఎస్, చార్మినార్ మీదుగా చాంద్రాయణగుట్ట, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుంచి ఫోర్త్ సిటీ వరకు మెగా మెట్రో కారిడార్ అవతరించనుంది. హైదరాబాద్ మహానగరంలో ఉత్తర–దక్షిణ దిక్కులను కలిపే మెగా మెట్రో కారిడార్‌లో ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్ స్టేషన్‌లు, ఎంఎంటీఎస్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాకపోకలు సాగించే సికింద్రాబాద్, ఫలక్‌నుమా, బుద్వేల్, శంషాబాద్, అల్వాల్, బొల్లారం వంటి రైల్వే స్టేషన్‌లతో అనుసంధానం అవుతుంది. ఇక అత్యంత కీలకమైంది శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విమానాల నెట్‌వర్క్ కలిగిన విమానాశ్రయంతో కూడా ఈ మెట్రో కారిడార్ కలిస్తే అన్ని రకాల ప్రజా రవాణా వ్యవస్థలు ఒకే మార్గంలో ఉండనున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న ప్రాంతాలను కలపడమే కాకుండా నివాస, వ్యాపార వాణిజ్య కేంద్రాలను, ఔటర్ రింగు రోడ్డు ఇంటర్‌చేంజ్ కేంద్రాలను కలిపేలా మెగా మెట్రో మార్గం అందుబాటుకి వస్తే హైదరాబాద్ మహానగరంలో ప్రజా రవాణా వ్యవస్థ ముఖ చిత్రం సమూలంగా మారిపోనుంది.

## ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు

మొదటి పేజీ తరువాయి...

ఇవ్వడం సభను అవమానించడమేనని అన్నారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతామని హరీష్ రావు ప్రకటించారు. మాట తప్పం, మడమ తిప్పం అంటూ బీరాలు పలికి ఇప్పుడు టికెట్ రేట్ల పెంపునకు ఎలా అనుమతి ఇచ్చారు? ఎవరికి లబ్ది చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హరీష్ రావు సూటిగా ప్రకటించారు.'గతంలో మీరు బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వడం వల్లే ఒక మహిళ మృతి చెందారు. మరో పసివాడు ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ పాపం మీ ప్రభుత్వానిదే కదా రేవంత్ రెడ్డి. ఆ దురదృష్ట ఘటనను మరిచిపోకముందే ఎందుకు ఈ యూ టర్న్ తీసుకున్నారు. దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి' అని హరీష్ రావు ప్రశ్నించారు.

## రాజకీయాల్లో డబ్బుల ప్రమేయం ఎల్లవేళలా పనిచేయదు

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. రాజకీయాల్లోకి వస్తారా అని యువతను అడిగితే అందుకు చాలా డబ్బులు ఉండాలి అని అంటున్నారు. సాధారణంగా ఇండస్ట్రీలో మేం స్టార్టప్ పెట్టాలంటే మా స్నేహితులనో, కుటుంబసభ్యులనో డబ్బులు అడుగుతాం. మరి రాజకీయాల్లో ఎలా?' అని నిఖిల్ కామత్ ప్రధానిని అడిగారు. ప్రధాని బదులిస్తూ.. 'మా ఊర్లో ఓ డాక్టర్ ఉండేవారు. ఆయన మంచి కంటి వైద్య నిపుణుడు. తన దగ్గరకు వచ్చే వారిని ఎంతో ప్రేమగా, జాగ్రత్తగా చూసుకునేవారు. మంచి వక్త కూడా. ఓసారి ఆయన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్నారు. అప్పుడు నేను బాలసేనలో పనిచేస్తున్నా. ఆ వైద్యుడి వద్ద డబ్బులు లేకపోవడంతో తనకు తెలిసిన వారందరి దగ్గరకు వెళ్లి రూపాయి రూపాయి విరాళం తీసుకున్నారు. ఆ డబ్బుతో ఎన్నికల్లో పోటీ చేశారు. కేవలం రూ.250 మాత్రమే ఖర్చు చేశారు. అయినప్పటికీ ఎన్నికల్లో విజయం సాధించారు' అని మోదీ నాటి సంఘటనను వివరించారు. 'ఈ సమాజం వాస్తవాలను అంగీకరించదు అనేది నిజం కాదు. మనకు ఓపిక, అంకితభావం ఉండాలి. ఓట్ల కోసం ఏదైనా చేస్తామనుకునే కాంట్రాక్ట్ విధానాన్ని వదులు కోవాలి. అలాంటి వైఖరితో మీరు విజయం సాధించలేరు. ఈ ప్రజాస్వామ్య సమాజంలో ఓటరు కూడా ఓ రాజకీయ నాయకుడే. ఓటు వేసేటప్పుడు వారు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు' అని మోదీ వ్యాఖ్యానించారు.

## కొత్తకోట మండల, పట్టణ కేంద్రంలో ఘనంగా శ్రీ వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు



అమడ బాకుల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న యుగంధర్ రెడ్డి దంపతులు

కొత్తకోట పట్టణ కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి



కొత్తకోట, జనవరి 10(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం, పట్టణ కేంద్రంలో శ్రీ వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు ఆయా ఆలయాలలో ఘనంగా జరిగాయి. పట్టణ కేంద్రంలో వెంకటగిరి క్షేత్రంలో ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన స్వామివారిని రాములవారి క్షేత్రంలో పల్లకి సేవలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి వైకుంఠ ఏకాదశి పర్వదినాన తెల్లవారుజామున వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. మహారాజా డ్రెస్సెస్ సతీష్ కుమార్, గాయత్రి శేఖర్ రెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యుడు అద్వాని శీను, భాస్కర్ ,కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అమడ బాకుల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో రామకృష్ణాపురం గ్రామం బి ఆర్ ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం

మొదటి పేజీ తరువాయి...

తరలివచ్చారు. యాదగిరిగుట్టలో స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నారు. ఇవాళ స్వామివారికి గరుడ సేవోత్సవం, తిరువీధిసేవ నిర్వహించనున్నారు. ధర్మపురి నరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.గోదావరిలో స్నానాలు ఆచరించిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు. జంటనగరాల్లో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ వెంకటేశ్వరాలయాలు, బంజారాహిల్స్ వేంకటేశ్వరాలయం, చిక్కడపల్లి, పెద్దమ్మగుడి, నానాక్‌రామ్ గూడ, ఓల్డ్ సిటీ రంగనాథ స్వామి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు చేసారు. వేకవ జామునుంచే ఆలయాలను దర్శించుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. చిలుకూరు ఆలయానికి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## దేశ నిర్మాణమే మా లక్ష్యం

### చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ




న్యూఢిల్లీ, జనవరి 10 (ప్రభాత ఉదయం): ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు?' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవు తోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది. ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్‌అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేక పోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో భక్తి శ్రద్ధలతో


# ముక్కోటి వైకుంఠ ఏకదశి వేడుకలు



రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం లో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్బంగా స్వామీ వారిని దర్శించుకోవడం కోసం బారులు తీరిన భక్తులు



హరి హర క్షేత్రం లో స్వామీ వారిని దర్శించుకుంటున్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో, బీజేపీ నాయకులు వై శ్రీధర్ తదితరులు



ఉత్తర ద్వారం గుండా శ్రీ వేంకటేశ్వర స్వామీ వారిని దర్శించుకున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటి కమీషనర్ కె రవికుమార్



ఉప్పర్ పల్లి లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామీ దేవాలయంలో స్వామీ వారిని దర్శించుకున్న టీ టీడీపీ ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి, ఆలయ ధర్మ కర్త సామ యమున వారి తనయులు





చైతన్య విలాస్ కాలనీ లోని రామాలయం లో స్వామీ వారిని దర్శించుకుంటున్న భక్తులు

బుద్వేల్ జనవరి 10 (ప్రభాత ఉదయం) : ముక్కోటి వైకుంఠ ఏకదశి పర్వదినం సందర్బంగా రాజేంద్రనగర్ సర్కిల్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి . ఉదయాన్నే శ్రీ వెంకటేశ్వర స్వామీ వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకోవడానికి రాజేం ద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం (హరిహర క్షేత్రం) కు భక్తులు వందల సం ఖ్యలో తరలివచ్చారు. ఉప్పర్ పల్లిలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం, ఎర్రబోడ శ్రీ సప్తగిరి వెంకటేశ్వర స్వామీ దేవాలయం, హైదర్ గూడ చైతన్య విలాస్ కాలనీలోని శ్రీ రామాలయం, కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామీ వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. రాజేంద్రనగర్ లోని చారిత్రాత్మక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వార స్వామీ వారిని రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములు, ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ తో పాటు బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ తదితరులు దర్శించుకున్నారు. ఉప్పర్ పల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామీ దేవాలయంలో టీ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యకుడు, ఆలయ దర్మకర్త సామ భూపాల్ రెడ్డి, సామ యమున లు స్వామీ వారిని దర్శించుకున్నారు. ముక్కోటి వైకుంఠ ఏకదశి సందర్భంగా భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి.



కాటెదాన్ టీఎన్జీవోస్ కాలనీ లోని శ్రీ వేంకటేశ్వర స్వామీ దేవాలయం లో స్వామీ వారిని ఊరేగిస్తున్న భక్తులు



ఎర్ర బోడ నుంచి శబరిమల బయలు దేరిన స్వాములు

## ఎర్రబోడ నుంచి శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

బుద్వేల్, జనవరి 10 (ప్రభాత ఉదయం) : హైదర్ గూడ ఎర్రబోడ ప్రాంతం నుంచి అయ్యప్ప మాల ధరించిన స్వాములు శుక్రవారం స్థానిక శ్రీ సప్తగిరి వెంకటేశ్వర స్వామీ దేవాలయంలో పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకుని శబరిమల యాత్రకు బయలు దేరి వెళ్లారు. నాయిని వెంకటేశ్ గురుస్వామీ ఆద్వర్యంలో స్వాములు శబరిమల కు బయలుదేరి వెళ్లారు.



గగన్ పహాడ్ వద్ధ జాతీయ రహదారి పై రాస్తా రోకో చేస్తున్న స్థానికులు

## గగన్ పహాడ్ వద్ద రోడ్ అండర్ పాస్‌ను నిర్మించాలి

బుద్వేల్, జనవరి 10 (ప్రభాత ఉదయం) : గగన్ పహాడ్ వద్ద స్థానికులు రోడ్డు దాటడానికి అం డర్ పాస్ బ్రిడ్జి పనులు చేపట్టాలని, లేదా ప్రస్తుతం ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి ను ఇంకా ముందుకు నిర్మిం చాలని కోరుతు శుక్రవారం గగన్ పహాడ్ బస్తీ ప్రజలు రోడ్డుపై బైఠాయించారు. శంషాబాద్ వైపు నుంచి నగరం వైపు వచ్చే వాహనాలను ఇరవై నిమిషాలు గగన్ పహాడ్ వద్ద రాస్తారోకో నిర్వహించి ఆపివేశారు. దీంతో వాహనాలు సాతంరాయి అవతలి వరకు స్తంభించి పోయాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. వివరాలలోకి వెళితే... బెంగుళూరు జాతీయ రహదారి గగన్ పహాడ్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మించడంతో నగరం నుంచి వేగంగా వచ్చే వాహనాలతో పాటు శం షాబాద్ వైపు నుంచి వేగంగా వచ్చే వాహనాల ద్వారా గగనపహాడ్ కు చెందిన ప్రజలు ప్రమాదాలకు గురౌతున్నారు. గురువారం సూరెడ్డి రవీందర్ రెడ్డి అనే యువకుడు రోడ్డు దాటుతు ఉ ండగా ఓ కారు ఢీ కొని మరణించాడు. మూడు రోజుల క్రితం గగన్ పహాడ్ కు చెందిన దళిత మహిళ లక్ష్మీ రోడ్డు దాటుతుండగా గాయపడ్డారు. దీంతో ఆగ్రహించిన స్థానికులు రాజకీయాలతో సంబందం లేకుండ ప్రతి ఒక్కరు రాస్తారోకోలు పాల్గొన్నారు. గగన్ పహాడ్ వద్ద ఆందర్ పాస్ నిర్మించాలన్నారు. రాస్తారోకో వల్ల వాహనాల రాకపోకలు స్తంబించిపోవడంతో మైలార్ దేవుపల్లి ఇన్ స్పెక్టర్ నరేందర్, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ లు సంఘటన స్థలానికి చేరుకుని గగన్ పహాడ్ బస్తీ వాసులను ఒప్పించి రాస్తారోకోను విరమింపచేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు జోగి రవి, శీలం తిరుపతిరెడ్డి, సరికొండ వెంకటేశ్, వి.నాగేశ్, శ్రీదర్ గౌడ్, రత్నం, బాబ్జీ , ప్రవీణ్, శీలం జగన్మోహన్ రెడ్డి , గండయ్య, దేవుడు, తదితరులు ఉన్నారు.



## సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్

### 23 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్

హైదరాబాద్, జనవరి 10 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్లో భాగంగా రూ. 5.29 కోట్ల మోసాలకు పాల్పడ్డ 23 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు పోలీసులు. ఈ సైబర్ చీటర్స్ ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉంటూ సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు పోలీసులు. తెలంగాణలో వీరిపై 30 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు పోలీసులు. పోలీసులు అరెస్ట్ చేసిన కేటుగాళ్లు దేశవ్యాప్తంగా 328 కేసుల్లో నిందితులుగా ఉన్నారని.. ఇన్వెస్ట్మెంట్, డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్, ఏపీకే, జాబ్ ఫ్రాడ్ కేసుల్లో మోసాలకు పాల్పడ్డట్లు తెలిపారు పోలీసులు. 70 ఏళ్ళ బాధిత వృద్ధుడు మొబైల్ హ్యాక్ అయ్యి రూ1.9 కోట్లు మోసపోయాయని ఫిర్యాదు చేయగా.. ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు పోలీసులు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం అంటూ మొబైల్ కి వచ్చే మెసేజ్ లలో ఉ న్న లింకులను ఎట్టి పరిస్థితిలో క్లిక్ చేయొద్దని.. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి ఓటీపీలు వంటి కీలక సమాచారాన్ని ఇవ్వొద్దని సూచించారు పోలీసులు.

## రాష్ట్రపతి భవన్‌ను సందర్శించిన బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు






బుద్వేల్, జనవరి 10 (ప్రభాత ఉదయం): బొల్లారం లోని రాష్ట్రపతి భవన్ ను శుక్రవారం బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు. ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ సహకారంతో 110 మంది విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి తో కలసి రాష్ట్రపతి భవన్ ను తిలకించారు. రాష్ట్రపతి భవన్ లోని సుందరమైన పార్కులు, పూల తోటలు, రాక్ గార్డెన్, భారీ జాతీయ పతాకం ఇలా అనేక చిత్రాలను చూసి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి మాట్లాడుతూ, విద్యార్థులకు ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ అద్భుతమైన అవకాశం కల్పిం చడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ ప్రాజెక్టు ఇం జనీర్లు లాల్ శేఖర్, నిహారిక, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రపతి భవన్ ను సందర్శించిన బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



పుప్పాల్ గూడ శ్రీ నరసింహ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న సీనియర్ నాయకులు భీంరెడ్డి కుటుంబ సభ్యులు

## పుప్పాల్ గూడ లో ఘనంగా శ్రీవైకుంఠ ఏకాదశి పర్వదినం వేడుకలు

### నరసింహస్వామిని వైకుంఠ ద్వార దర్శనం

### సీనియర్ నాయకుడు ఎం భీమ్ రెడ్డి కుటుంబ సభ్యులు

గండిపేట, జనవరి 10(ప్రభాత ఉదయం) మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ లో గల శ్రీ నరసింహ స్వామి ఆలయంలో శ్రీ వైకుంఠ ఏకాదశి పర్వదిన పురస్కరించు కొత్తకోట మండలం కు చెందిన సీనియర్ నాయకులు మూలమల్ల భీంరెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారిని ఉత్తర ద్వారం నుండి ప్రవేశించి స్వామిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఆలయ ప్రాంగణం లో ఉన్న వినాయకుడు, వేంకటేశ్వర స్వామి, శివుడు, ఆంజనేయుడు, షిరిడీ సాయి బాబా ను భీం రెడ్డి కుమారుడు సీనియర్ జర్నలిస్ట్ మూలమల్ల జయసింహారెడ్డి, మనవరాళ్ళు అక్షర రెడ్డి, సిరి రెడ్డి దర్శించుకున్నారు.

## నేడు కాటేదాన్, కిస్మత్ పూర్, శంషాబాద్, హిమాయత్ సాగర్ లలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉండే ప్రాంతాలు



రాజేంద్రనగర్, జనవరి 10(ప్రభాత ఉదయం) కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని గ్రీన్ విచ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు లక్ష్మీగూడ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, రాజీవ్ గృహకల్ప, వాంబే కాలనీ, బృందావన్ కాలనీ, గణేష్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ సెక్షన్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్ ల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర సింగ్ తెలిపారు. హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు, మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రాక్ చర్చ్ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్, రాధా రియాల్టీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓంనగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్ 1,2,3, సి ఎల్ విల్లాస్, పూజా విల్లాస్, రాక్ చర్చ్, కృతి విల్లాస్, కిస్మత్పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కిస్మత్పూర్, రాఘవేంద్ర కాలనీ, శివ సాయి కాలనీ, బాబమ్మ కాలనీ, మైత్రి కాలనీ, వినాయక నగర్ , మారుతి కాలనీ, ఎస్సీ బస్తీ, శ్రీకృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆద్య విలాస్, ఓ యెన్ ఎక్స్ విల్లాస్, గుహ శిల్పి, గిరి దారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

**శంషాబాద్ లో...**

శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని చిన్న గోల్కొండ, ఏజీఎల్ విద్యుత్ లీడర్ల పరిధిలో శనివారం ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంఘీ గూడ, చిన్న గోల్కొండ, రాయికుంట, అక్బర్ ఫామ్, బహదూర్ గూడ, హమీదుల్లా నగర్, రషీద్ గూడా ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## క్రీడలతో మానసిక ఉత్సాహం పెంపొందుతుంది

### జెడ్ పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత...

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 10(ప్రభాత ఉదయం)గద్వాల మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డ్ కౌన్సిలర్ కబీర్ దాస్ అనిత నర్సింహులు యూత్ అధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం తెలుగుపేట ప్రిమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడ నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని , భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి గద్వాల ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే , ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదన్నారు. గెలిచాము అని గర్వపడవద్దు అని, స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలన్నారు. ఓడిపోయినా ఓటమి విజయానికి నాందిగా భావించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, అమరవాయి కృష్ణారెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెదొడ్డి రామకృష్ణ,పులిపాటి వెంకటేష్,భాస్కర్ యాదవ్, టిఎన్ఆర్ జగదీష్, చేపల చిన్న,వెంకట్రాములు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్,ఇలియాస్,కెవిమ్మార్ ఏసు,మాజీ సర్పంచ్ దాసన్న,అయ్యప్ప, హైదర్ సాబ్,అజార్,మధు,విజయ్,వెంకటేష్, వినోద్,రాము,రాజేష్, నర్సింహులు,జగదీష్,రవి తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ ఆటలను ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సరిత



## పాపిరెడ్డి నగర్ శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...

కూకట్‌పల్లి,జనవరి 10 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు, గంగాధర్ పంతులు సమక్షంలో శ్రీ బునీల సమేత వెంకటేశ్వర స్వామి వారి పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజలు అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరు దేవాలయములో పూజలలో పాల్గొనడం వల్ల ఏకాగ్రతను కోల్పోకుండా ఎంతో ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతనతో ఉంటారని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో యేసిరెడ్డి భూపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణారెడ్డి, ధర్మారావు, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దశరథ, కర్ల తిరుపతిరెడ్డి, శ్యామల నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, రాజయ్య శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, హనుమంతు, భాస్కర్ గుప్త, మోహన్ రెడ్డి, కిరణ్, దుర్గా రెడ్డి, సాయి బాబా, రాజీ రెడ్డి, రవి, వెంకన్న, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అమడ బాకుల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎం సత్యనారాయణ రెడ్డి, ఏం భీమ్ రెడ్డి దంపతులు

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎం సత్యనారాయణరెడ్డి, భీమ్ రెడ్డి దంపతులు

కొత్తకోట, జనవరి 10(ప్రభాత ఉదయం) ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలో వెలసిన స్వయంభు కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామిని మదనాపురం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాజీ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరి భీమ్ రెడ్డి , పెద్దలు సత్యనారాయణ రెడ్డి భాగ్యమ్మ దంపతులు దర్శించుకున్నారు.



## మాదిగ విద్యార్థి యువగర్జన కరపత్రం విడుదల చేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ

కూకట్‌పల్లి,జనవరి 10 (ప్రభాత ఉదయం) మాదిగలకు తెలంగాణ రాష్ట్రం లో 12% రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా జిల్లాల వారిగా ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రధాన డిమాండ్ తో మాదిగ విద్యార్థి, మాదిగ సంఘాల ఐకాసా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో చేపట్టిన మాదిగ విద్యార్థి యువగర్జన బహిరంగ సభ కరపత్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ నివాసంలో కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డా: పిడమర్తి రవి నాయకత్వంలో విజయవంతం చేయాలని మాదిగ జాక్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమర్తి రాజు కోరారు.





## ఆశ వర్కర్స్‌ల జితాల పెంపుపై అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా

కూకట్‌పల్లి,జనవరి 10 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆశ వర్కర్స్ ల జితాల పెంపు పై అసెంబ్లీలో మాట్లాడాలని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ఆశ వర్కర్స్ ఎన్నో ఏళ్ళు గా పేద ప్రజలకు, గర్భిణీ స్త్రీలను కంటికి రెప్పలా చూసుకుంటూ సేవలు అందిస్తున్న ఆశలకు కనీస వేతనాలు 18000రూ పిక్సిడ్ వేతనం గా ఇవ్వాలని అన్నారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీలో సమావేశాలలో ఆశల సమస్య పై స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశల పక్షణా మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఆశలకు కనీస వేతనం రూ18000 ఇవ్వాలని లేని పక్షంలో ఆశలను, కార్మికలను ఏకం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ లీడర్లు అనిత, సబియా ఆశలు వినోద, పుష్ప, భాగ్యలక్ష్మి, ఎం లలిత, పద్మమ్మ, రేణుక, మంజుల, కవిత, అపర్ణ, రాజేశ్వరి, స్రవంతి, శ్వేతా, అనూష తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లాలో ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు

### పాగుంట వెంకన్న స్వామీ ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే జ్యోతి, కృష్ణమోహన్ రెడ్డి దంపతులు




ఉత్తర ద్వారం ద్వారా పాగుంటా శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి వారి ని దర్శించుకున్న గద్వాల ఎమ్మెల్యే దంపతుకు, నాయకులు



ఉత్తర ద్వారం ద్వారా పాగుంటా శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి వారి ని దర్శించుకున్న గద్వాల కోర్టు జడ్జి గంట కవితాదేవి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 10(ప్రభాత ఉదయం): శ్రీ మహావిష్ణువును ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ క్రమంలోనే శుక్రవారం తెల్లవారుజామున నుంచే కేటిదొడ్డి మండలం వెంకటాపురంలో వెలసిన పాగుంటా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామీ ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తజనం పోటెత్తారు. మరోవైపు వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తజనం కిటకిటలాడింది. ఉత్తర ద్వారం గుండా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. గోవిందా నామస్మరణలతో ఆలయాల ప్రాంగణాలు మార్మోగాయి. ఇందుకు తగినట్లుగా ఆలయ అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు.

### ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దంపతులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్లహన్మంతు, మాజీ జెడ్పీటిసిలు రాజశేఖర్, పద్మావెంకటేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రఘు శెట్టి, జిల్లా నాయకులు ఉరుకుందు, మైలగడ్డ శేఖర్, సంతోష్, రాజేష్, నక్క శేకర్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేష్ గౌడ్, తదితరులు ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే మార్కెట్ యార్డు మాజీ చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ఉత్తర ద్వారా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారిని గద్వాల కోర్టు జడ్జీ దర్శించుకున్నారు.వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని పాగుంట శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి గంట కవితాదేవి, గట్టు తహసీల్దార్ సరితరాణి, కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు దంపతులు, తదితరులు ఉత్తర ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఇఓ పురేందర్ వారిని శాలువాతో సత్కరించారు.



ఉత్తర ద్వారం ద్వారా పాగుంటా శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి వారి ని దర్శించుకున్న గద్వాల మార్కెట్ యార్డు మాజీ చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి

## కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టివేత





### 2.50 క్వింటాళ్ల నకిలీ అల్లం స్వాధీనం
### 5గురిపై కేసు నమోదు కాగ ముగ్గుర్ని అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారి అరెస్టు
### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన గద్వాల సీఐ టి.శ్రీను, గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 10(ప్రభాత ఉదయం)కలుషిత అల్లం వెల్లుల్లి తయారు చేస్తు మార్కెట్ లో విక్రయిస్తున్న ముఠా పై గద్వాల టౌన్ పోలీసులు దాడులు నిర్వహించి 2.50 క్వింటాళ్ల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయిదు మందిపై కేసు నమోదు కాగ ముగ్గుర్ని అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారిలో ఉన్నట్లు గద్వాల సీఐ టంగుటూరి శ్రీను, గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ రావు తెలిపారు. ఇందుకు సంబంధించి శుక్రవారం గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గద్వాల సీఐ టి.శ్రీను వివరాలు వెల్లడించారు. హైదరాబాద్‌లోని కాటేదాన్ కు చెందిన ఎక్బాల్ అనే వ్యక్తి తయారు చేసిన నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్టును సోమిశెట్టి వెంకటేశ్వర్లు, యాస సుధాకర్‌రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు శ్రీవాసవి, రూపానీష్ డైమండ్‌లి అనే బ్రాండ్ పేర్లతో కొనుగోలు చేసి, నకిలీ అల్లం పేస్టును గద్వాల పట్టణంలో విక్రయించి డబ్బులు సంపాదించేవారు. ఈ క్రమంలో TG 31 T 1267 నంబర్ గల బొలెరో వాహనంలో తెచ్చిన నకిలీ అల్లం పేస్టును గురువారం గద్వాలలో విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు గద్వాల టౌన్ ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని తనికీ చేసి బారీ మొత్తంలో అల్లం వెల్లుల్లి పేస్ట్ ను ప్లాస్టిక్ డబ్బాలు, కాటన్ లు, గ్రైండింగ్ చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్, స్వాధీనం చేసుకొన్నారు. వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అలాగే గద్వాలలోని గంజిపేట కాలనీలోని స్టార్ ఫంక్షన్ హాల్ పక్కన సితార ఇండస్ట్రీస్‌లో నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్టును, తయారీ చేస్తున్నట్లు సమాచారం అందడంతో గురువారం పట్టణ పోలీసులు దాడులు నిర్వహించారు. సితార ఇండస్ట్రియల్ అనే షాప్ లో వివిధ రకాల రసాయననాలు, పౌడర్‌ను ఉపయోగించి అల్లం వెల్లుల్లి పేస్టును తయారు చేస్తున్నట్లు గుర్తించి 100కేజీల నకిలీ అల్లం పేస్టు స్వాధీనం చేసుకొన్నారు. కేంద్రాన్ని నిర్వహిస్తున్న ఖాజా అమీర్‌పై కేసు నమోదు చేశారన్నారు.అల్లం వెల్లుల్లి పేస్ట్‌లో అల్లంకు బదులు ప్రమాదకరమైన సిట్రిక్‌యాసిడ్, ఉప్పు, పసుపు, వెల్లుల్లి పొట్టు, యాసిడ్స్, కెమికల్స్ వినియోగిస్తూ తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. జిల్లాలో నకిలీ, అక్రమ, అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ, అక్రమ రవాణ, అసాంఘిక కార్యకలపైన ఏమైనా సమాచారం ఉన్నట్లయితే గద్వాల జిల్లా పోలీసులకు, డయల్ 100కు గాని, గద్వాల ఎస్ఐ 8712670297 నంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది ఇస్మాయిల్, చందూ, వీరేష్ పాల్గొన్నారు.

## శ్రీరంగాపురం శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ఘనంగా శ్రీ వైకుంఠ ఏకాదశి వేడుకలు

### వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారం దర్శనం చేసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు.!

పెబ్బేర్. జనవరి 10. (ప్రభాత ఉదయం) శ్రీరంగాపురం మండల కేంద్రం లో గల శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయం లో శ్రీ వైకుంఠ ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్తర ద్వారం దర్శనం మోక్షం- మార్గం సందర్భంగా... వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. శుక్రవారం వైకుంఠ ఉత్తర ద్వారం దర్శనం సందర్భంగా ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ లిశ్రీనివాస్ గౌడ్, గౌని యుగంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీరంగాపురం శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి ని దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే మెఘా రెడ్డి దంపతులు



## రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాంతి సెలవులను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్

కూకట్‌పల్లి,జనవరి 10 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నేటి నుండి 17 వరకు పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. కానీ కొన్ని పాఠశాల, కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కి స్పెషల్ క్లాస్‌లు నిర్వహిస్తున్నారు. ఆయా కళాశాలల, పాఠశాలల యాజమాన్యానికి విజ్ఞప్తి చేయునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి సంక్రాంతి సెలవులు పాటిస్తూ ఇటువంటి క్లాసులు గవర్నమెంట్ కు చెడ్డపేరు తేవద్దని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ గొల్ల జాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఒకవేళ అదేవిధంగా మేము క్లాసులు నిర్వహిస్తామని అంటే ఆట్టి కళాశాల, పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అదేవిధంగా వ్యవహరిస్తాం అనే పాఠశాల, కళాశాల యాజమాన్యంపై యాక్షన్ తీసుకునేంతవరకు ఎన్ ఎస్ యు ఐ పోరాడతామని గుల్ల జాన్ తెలిపారు.

## చలికి వణుకుతున్న ఉత్తరాది రాష్ట్రాలు

న్యూఢిల్లీ, జనవరి 10 (ప్రభాత ఉదయం): చలి తీవ్రతకు ఉత్తరభారతం వణుకుతోంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు యూపీ, పంజాబ్, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. ఆయా ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో పొగమంచు కారణంగా ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై అరడజనుకుపైగా వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఫలితంగా దృశ్యమానత దారుణంగా పడిపోయింది. కొన్ని ఏరియాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. ఈ కారణంగా ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఫలితంగా ఇవాళ ఉదయం ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై ఆరుకుపైగా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఆ కార్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. ఆ రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రంగంలోకి దిగిన అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608